**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేది : 16 ఫిబ్రవరి, 2022.**

**ప్రచురణార్థం :**

**సిపిఐ(ఎం) పార్టీ రాష్ట్ర కమిటి సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానాన్ని ప్రచురణార్థం విడుదల చేస్తున్నాము.**

## పోలవరం నిర్వాసితుల పునరావాస, పునర్నిర్మాణ వ్యయంతో సహా కేంద్రప్రభుత్వమే ఇవ్వాలి.

పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి 2014 నాటి అంచనాల ప్రకారం మాత్రమే నిధులు కేటాయిస్తామని కేంద్ర ప్రభుత్వం పేర్కొనడాన్ని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి ఖండిస్తున్నది. పార్టీ రాష్ట్ర కమిటి ఫిబ్రవరి 15, 16 తేదీలలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు అధ్యక్షతన సమావేశమై పునరావాసానికి అవసరమైన నిధులను చట్టప్రకారం తాజా అంచనాల ప్రకారం ఇవ్వాలని డిమాండ్ చేసింది.

ప్రాజెక్టు నిర్మాణానికి తాజా అంచనా వ్యయంతోపాటు నిర్వాసితుల పునరావాస, పునర్నిర్మాణ వ్యయం, జల విద్యుత్ కేంద్ర నిర్మాణానికి పూర్తి నిధులను కేంద్ర ప్రభుత్వమే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నది. రాష్ట్ర పునర్నిర్మాణ (విభజన) చట్టంలో జాతీయ ప్రాజెక్టుగా పేర్కొన్నందున పోలవరం బహుళార్థ సాధక ప్రాజెక్టు నిర్మాణ వ్యయాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరించాలి. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కేంద్రం నుండి నిధులను రాబట్టడానికి కృషి చేయాలి. కానీ ఇటీవల పార్లమెంటు సమావేశాల సందర్భంగా పోలవరం ప్రాజెక్టు రాష్ట్ర ఆదాయ లోటు భర్తీ తదితర అంశాలపై కేంద్ర ప్రభుత్వంతో అవగాహనకు వచ్చినట్లు వైసిపి నాయకులు ఢిల్లీలో ప్రకటించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాలి.

ప్రభుత్వం వెంటనే అఖిల పక్ష సమావేశం జరిపి అన్ని రాజకీయ పార్టీల భాగస్వామ్యంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి కోరుతోంది.

**జె.ప్రభాకర్**
ఆఫీసు కార్యదర్శి